# మగువ మేక్ఓవర్ ఆధ్వర్యంలో 'బిగ్గెస్ట్ మేకప్ సెమినార్'

**ముఖ్యఅతిథిగా హాజరైన మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు**

**మహిళా సాధికారతకు బ్యూటిషన్ రంగం ఎంతో దోహదపడుతుంది: పుల్కం రాజు**

**వేములవాడలోనే మెరుగైన మేకప్ శిక్షణ అందించడం అభినందనీయం మున్సిపల్ చైర్మన్**



వేములవాడ/రాజన్న సిరిసిల్ల జిల్లా: (వాయిస్ టుడే ప్రతినిధి) : వేములవాడ పట్టణ పరిధిలో 'మగువ మేక్ఓవర్' ఆధ్వర్యంలో నిర్వహించిన 'బిగ్గెస్ట్ మేకప్ సెమినార్' కార్యక్రమం శనివారం ఎంతో ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి వేములవాడ మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు ముఖ్యఅతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి సెమినార్‌ను ప్రారంభించారు. ?ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ పుల్కం రాజు మాట్లాడుతూ.. "ప్రస్తుత ఆధునిక కాలంలో బ్యూటీ అండ్ మేక్ఓవర్ రంగానికి విశేషమైన ఆదరణ లభిస్తోందని, మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకునేందుకు, ఉపాధి అవకాశాలను మెరుగుపరుచుకునేందుకు ఈ రంగం ఎంతో ఉపయోగపడుతుందన్నారు. అయితే మేకప్ రంగంపై ఆసక్తి ఉన్నప్పటికీ, ఆర్థిక పరిస్థితులు అనుకూలించక లేదా దూరభారం వల్ల పెద్ద పెద్ద నగరాలకు వెళ్లి శిక్షణ పొందలేని మహిళలు ఎంతోమంది ఉన్నారని, హైదరాబాద్, కరీంనగర్ వంటి ప్రాంతాలకు వెళ్లాల్సిన అవసరం లేకుండా, స్థానికంగానే వేములవాడలోని మహిళలకు అత్యంత నైపుణ్యంతో కూడిన మెరుగైన మేకప్ శిక్షణ అందించాలనే సంకల్పంతో మగువ మేక్ఓవర్ ఆర్గనైజర్ అపర్ణ ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా అభినందనీయం" అని కొనియాడారు.

ఇలాంటి ఆధునిక శిక్షణా తరగతులను మహిళలు, యువతులు సద్వినియోగం చేసుకుని సొంతంగా బ్యూటీ పార్లర్లు ఏర్పాటు చేసుకుని, ఆర్థికంగా పురోగతి సాధించి తమ కుటుంబాలకు ఆసరాగా నిలవాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరాల శేఖర్ మాట్లాడుతూ.. మహిళలు స్వయం సమృద్ధి సాధించడానికి ఇటువంటి సెమినార్లు ఎంతగానో తోడ్పడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో పట్టణానికి చెందిన పలువురు ప్రముఖ బ్యూటీషియన్లు, యువతులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సోన్ గ్రామంలో ఘనంగా హనుమాన్ సత్రం



నిర్మల్ జిల్లా ప్రతినిధి (వాయిస్ టుడే)సెప్టెంబర్ 19: నిర్మల్ జిల్లా:సోన్ మండల కేంద్రంలోని హనుమాన్ సత్రంలో శనివారం భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం సల్లగుంజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం నుండి హనుమాన్ చాలీసా పారాయణం, భజన కార్యక్రమాలు, సాయంత్రం హనుమాన్ సత్రం వద్ద స్వామివారికి సింధూర అలంకరణ, దీపారాధన నిర్వహించారు. భక్తులు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. అనంతరం భక్తులకు అన్నదాన కార్యక్రమం హైస్కూల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, యువకులు, భక్త మండలి సభ్యులు పాల్గొన్నారు. సత్రం నిర్వాహకులు భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ వనజ కృష్ణ ప్రసాద్ రెడ్డి, వార్డ్ మెంబర్లు గ్రామ పెద్దలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

## సాంస్కృతిక ప్రతిభ పురస్కార్‌కు కళాకారులకు ఆహ్వానం

**రాయికల్ మండల వ్యాప్తంగా**
**నూతన, ప్రతిభావంతులైన కళాకారులకు అవకాశం**



రాయికల్ మండల వ్యాప్తంగా ఉన్న నూతన కళాకారులు, కళారంగంలో ఇప్పటికే రాణిస్తున్న కళాకారులను ప్రోత్సహించేందుకు ప్రజా చైతన్య వేదిక--రాయికల్ ఆధ్వర్యంలో సాంస్కృతిక ప్రతిభ పురస్కార్ కార్యక్రమాన్ని నిర్వహించనున్నట్లు సంస్థ వ్యవస్థాపకులు చింతకుంట సాయికుమార్ తెలిపారు. ఈ వేదిక కళాకారుల ప్రతిభకు పట్టం కడుతుందని కళాకారులకు తమలోని కళా ప్రతిభను ప్రదర్శించేందుకు చక్కటి అవకాశం కల్పిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. గాయకులు, నృత్యకారులు, డ్యాన్సర్స్ నటులు, దర్శకులు, రచయితలు తమ ప్రతిభను ప్రదర్శించి కళారంగంలో రాణించాలని ఆయన కోరారు.

వివిధ కళా విభాగాల్లో అవకాశం నాటన గాయకులు డాన్స్ ,రచన మరి ఇతర కళ ప్రతిభ ఉన్న వారిని ఎంపిక చేసి ప్రదర్శనకు అవకాశం కల్పిస్తామని

ఇతర కళా ఇతర కళా ప్రతిభ ఉన్న వాళ్లకు కూడ అవకాశం కల్పించబడుతుంది. పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో పాల్గొనుటకు .

ఎంట్రీ ఫీజు సింగిల్ కు :200/-గ్రూప్ కు :500/ చెల్లించాలని ఎంట్రీ ఫీజు చెల్లించే స్థోమత లేని కళాకారులకు ఉచితంగా అవకాశం కల్పించనున్నట్లు . ప్రతిభ ఉన్న ప్రతి కళాకారుడు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.మరిన్ని వివరాల కోసం98499 09634 నంబర్ ను సంప్రదించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో మినీ చిత్రాల దర్శకులు కురుసెంగ ప్రసన్న కుమార్ కూడా భాగస్వామిగా ఉన్నట్లు నిర్వాహకులు తెలిపారు.



## గణేష్ నిమజ్జన ఏర్పాట్లపై సమన్వయ సమావేశం

**- మండపాల నిర్వాహకులకు పోలీసుల సూచనలు**

సుల్తానాబాద్, పెద్దపల్లి జిల్లా సెప్టెంబర్ -19 వాయిస్ టుడే: సుల్తానాబాద్ మండలంలో గణేష్ నిమజ్జన కార్యక్రమాన్ని ప్రశాంతంగా, సురక్షితంగా నిర్వహించేందుకు గణేష్ మండపాల నిర్వాహకులతో శనివారం పద్మనాయక ఫంక్షన్ హాల్‌లో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నిమజ్జన ఊరేగింపు సమయంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అధికారులు నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.సమావేశంలో సుల్తానాబాద్ సీఐ రంజిత్ రావు, ఎస్సై చంద్రకుమార్ పాల్గొని శాంతిభద్రతల పరిరక్షణ, ట్రాఫిక్ నియంత్రణ, డీజే వినియోగం, విద్యుత్ భద్రత, ఊరేగింపు మార్గంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు తదితర అంశాలపై వివరించారు. నిబంధనలను ప్రతి మండపం నిర్వాహకులు తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో బహిరుద్దీన్, విద్యుత్ శాఖ ఏఈ కిషోర్, మున్సిపల్ కమిషనర్ రమేష్, మున్సిపల్ చైర్‌పర్సన్ బిరుదు కృష్ణ, మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు, గణేష్ మండపాల నిర్వాహకులు సమావేశంలో పాల్గొన్నారు.



## ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకోవాలి

రాయికల్ ( వాయిస్ టుడే): నిరుద్యోగ యువత ఉచిత వృత్తి శిక్షణను సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని జీఎంఆర్ వరలక్ష్మీ ఫౌండేషన్ రాష్ట్ర ప్రతినిధి సాయి శ్రీనివాస్ అన్నారు.శనివారం రాయికల్ పట్టణంలోని చిన్న జి ఆర్ ట్రస్ట్ లో నిర్వహిస్తున్న కోర్సులు ఎలక్ట్రికల్ హౌస్ వైరింగ్,టైలరింగ్ శిక్షణ పూర్తి చేసుకున్న యువతకు ధ్రువీకరణ పత్రాలను పంపిణీ చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..నైపుణ్య శిక్షణతో స్వయం ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని సూచించారు.కార్యక్రమంలో జీఎంఆర్ ప్రిన్సిపల్ మహేష్, జీయర్ ట్రస్ట్ ఇన్‌చార్జి ఏఎం. రాజురెడ్డి,ప్రతిమ ఫౌండేషన్ ఆర్గనైజర్ నాగిరెడ్డి రఘుపతి,సిబ్బంది ప్రమోద్, నాగేందర్,చిరంజీవి,కృష్ణవేణి, వనిత పాల్గొన్నారు.



## వినాయక మండపంలో ప్రత్యేక పూజలు

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ మండలం వస్తాపూర్ గ్రామంలోని కింగ్ కొబ్రా యూత్ ఆధ్వర్యంలో వినాయకుని సన్నిధిలో ప్రత్యేక పూజలు నిర్వహించిన భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి మాజీ మంత్రి జీవన్ రెడ్డి మండపం వద్ద నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బర్కం మల్లేశం గోపి రాజారెడ్డి, కొయ్యడి మహిపాల్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ రావన్న, తురగా శ్రీధర్, మండ రమేష్, గ్రామస్థులు, బొమ్మెన తిరుపతి, ఉపసర్పంచ్ అంజాద్, ముజహీద్, రొండి గంగారాం తదితరులు పాల్గొన్నారు.



## గన్నవరాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు**

కృష్ణా జిల్లా/గన్నవరం(వాయిస్ టుడే): గన్నవరం నియోజకవర్గ సమగ్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తోందని ఏపీ ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. విజయవాడలోని తన కార్యాలయంలో శనివారం సాయంత్రం పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో పాల్గొన్నారు. గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి అత్యంత ప్రాధాన్యం ఇస్తున్నామని, మౌలిక వసతుల కల్పనకు కేటాయించిన నిధులను సద్వినియోగం చేయాలని అధికారులను ఆదేశించారు. వికసిత్ భారత్--గ్యారంటీ ఫర్ రోజ్‌గార్ అండ్ ఆజీవికా మిషన్ (గ్రామీణ) (వీబీజీ--రామ్‌జీ) నిధుల కింద సుమారు రూ.12 కోట్లతో రహదారి నిర్మాణాలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపుతున్నట్లు తెలిపారు. నిధులు మంజూరైన వెంటనే పనులు ప్రారంభించి నిర్దిష్ట గడువులోపు నాణ్యతతో పూర్తి చేయాలని సూచించారు. గన్నవరం నియోజకవర్గాన్ని మోడల్ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా పనిచేస్తున్నట్లు స్పష్టం చేశారు. సమావేశంలో పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ శాఖ అధికారులు పాల్గొన్నారు.

## వినాయక నిమజ్జనానికి అన్ని ఏర్పాట్లు పూర్తి



రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలో గణేష్ నిమజ్జనం ఈనెల 23,24,25 తేదీ లలో ముగించాలని,ప్రజలకు ఇబ్బందులు కలగకుండా దీనికి అన్ని రకాల ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని రాయికల్ మున్సిపల్ చైర్మన్ కట్కం రవీందర్ తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు రాయికల్ పట్టణంలో గణేష్ నిమజ్జనం ఉత్సవాలు ఈనెల 23,24,25 తేదీలలో నిర్వహించడం జరుగుతున్నదని,దీనికి రాయికల్ మున్సిపల్ ఆధ్వర్యంలో భక్తులకు,ప్రజలకు,యువజన సంఘాల సభ్యులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల వసతులు ఏర్పాటు చేయడం జరుగుతున్నదని,అలాగే భారీ గణపతి విగ్రహాలను నిమజ్జనం చేయడానికి క్రేన్ సౌకర్యం కల్పించడం జరిగిందని ఆయన తెలిపారు భక్తులు,యువజన సంఘాల సభ్యులు,పట్టణ ప్రజలు గమనించాలని కోరారు.పట్టణంలో శాంతిభద్రతలకు విఘాతం కలగకుండ గణేష్ మండప నిర్వాహకులు నిమజ్జన కార్యక్రమాలను పూర్తి చేయాలని ఆయన కోరారు.పట్టణ ప్రజలు అందరూ గణేష్ నిమజ్జన కార్యక్రమాలను శాంతియుతంగా జరుపుకోవాలని, దీనికి పట్టణ ప్రజలందరూ సహకరించాలని ఆయన కోరారు.



## భూపతిపూర్‌లో ఘనంగా కుంకుమ పూజ

రాయికల్( వాయిస్ టుడే): రాయికల్ పట్టణంలో యువమిత్ర యూత్ భూపతిపూర్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ వినాయక నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా శనివారం కుంకుమ పూజ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. అర్చకులు వెంకట రమణ, వెంకట కృష్ణ మంత్రోచ్చారణల మధ్య కుంకుమ పూజ కార్యక్రమం భక్తిశ్రద్ధలతో కొనసాగింది. నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా యువమిత్ర యూత్ ఆధ్వర్యంలో పలు ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

## కరీంనగర్ జిల్లాలో ఒకేరోజు రెండు ఏటీఎంల్లో చోరీ



కరీంనగర్: కరీంనగర్ జిల్లాలో ఒకేరోజు రెండు ఏటీఎంల్లో దుండగులు చోరీకి పాల్పడ్డారు. దుర్శేడు, తిమ్మాపూర్‌లోని ఏటీఎంల్లో చోరీ చేశారు. గ్యాస్ కట్టర్‌తో ఏటీఎంలు ధ్వంసం చేసి.. నగదు ఎత్తుకెళ్లారు. సీసీ కెమెరాల్లో దీనికి సంబంధించిన దృశ్యాలు నమోదయ్యాయి. దుర్శేడులో సీసీ కెమెరాలపై స్ప్రే చల్లి ఇద్దరు దుండగులు చోరీకి పాల్పడ్డారు. వారిలో ఓ మహిళ ఉన్నట్లు పోలీసులు గుర్తించారు. తలకు టోపీ, కళ్లద్దాలు, ముసుగు ధరించి చోరీ చేశారు.



## మాణిక్ ప్రభు వీధిలో భక్తిశ్రద్ధలతో హనుమాన్ చాలీసా పారాయణం

జహీరాబాద్ సెప్టెంబర్ 19(వాయిస్ టుడే) : జహీరాబాద్ పట్టణంలోని మాణిక్ ప్రభు వీధిలో జై నవభారత్ గణేష్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయకుడి మండపం వద్ద శనివారం భక్తిశ్రద్ధలతో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా హనుమాన్ చాలీసా పారాయణం, గోవింద నామస్మరణ, భజనలు నిర్వహించి అనంతరం స్వామివారికి హారతి ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని భక్తి శ్రద్ధలతో కార్యక్రమంలో పాల్గొన్నారు.

Printed by Published by : **Kotha Laxman** on behalf of Kotha Laxman, printed at and published at 10-5-336/2-1, Kishan Nagar, **Editor: Kotha Laxman.**